తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
17 జనవరి 2026
పేజీలు : 8
Follow :



# పండుగ వేల కత్తుల వేట



యువకుల వీరంగం గీస కత్తితో దారుణం

తాగిన మత్తులో దాడి..

నలుగురికి గాయాలు..

ఒకరికి విషమం..

నిందితులపై కేసు నమోదు



**మర్రిగూడ, జనవరి 16 (జనంసాక్షి)** పండుగ వేల కత్తుల వేట వీరంగం గీస కత్తితో నలుగురి యువకుల దారుణం. తాగిన మత్తులో దాడి చేసి నలుగురికి గాయాలు నిందితులపై కేసు నమోదు.మర్రిగూడ మండలంలో రాజపేట తండా గ్రామంలో, టపాసుల గొడవ ప్రాణాల మీదికి తెచ్చింది. చిన్న ఘర్షణతో మొదలై నలుగురు యువకులపై, కత్తులతో దాడి చేసిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది..

స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. మండలంలోని రాజపేట తాండ గ్రామపంచాయతీలో గురువారం సాయంత్రం మారగోని చిన్న నరసింహ, ఇంటి పైన, సౌండ్ బాక్సులు పెట్టుకొని పండగ సెలబ్రేషన్ చేస్తుండగా.. టపాకాయలు పేలుస్తూ చుట్టుపక్కల ఇండ్లపైన పడ్డాయని.. కాగా సౌండ్ తక్కువ పెట్టమని పందుల శ్రీకాంత్ చెప్పాడు. దీంతో చిన్నగా గొడవ మొదలైంది.. గీస కత్తులతో నలుగురు వ్యక్తులపై, తీవ్రంగా దాడి చేశారని తెలుస్తుంది..!?

దీంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే గాయపడిన వ్యక్తులను స్థానిక 30 పడకల ఆసుపత్రికి తరలించారు. ఒక వ్యక్తికి సీరియస్ ఉండడంతో, వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ కు తరలించారు.. రాజాపేట తండా గ్రామ వాసులు అయిన పందుల పాండు మరియు అతని కుమారులు శ్రీకాంత్, సతీష్ లు పాత కక్షలు మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన మారగొని ప్రవీణ్ పై కత్తులతో దాడి చేయగా అతని స్నేహితులు అయిన మహేష్, భాను చరణ్ మరియు బండి శంకర్ ఆపడానికి ప్రయత్నించగా సదరు వ్యక్తులు వారిపై కూడా కత్తులతో దాడి చేయడం జరిగినది, తదుపరి పందుల సతీష్ మరికొంత మంది అతని స్నేహితులను పిలిపించి, మారగొని ప్రవీణ్ అతని స్నేహితులు అయిన మారగొని మహేష్, వల్లపు భాను చరణ్ మరియు బండి శంకర్ లపై దాడి చేయించినాడు. ఇట్టి సంఘటన లో పందుల శ్రీకాంత్ కి కూడా గాయాలు అవ్వగా ఇరు వర్గాల పై కేసులు నమోదు చేయడం జరిగినది.



## రహదారులను కమ్మేస్తున్న దట్టమైన పొగ మంచు

మంచు కురిసే వేళలోరహదారులపై వాహనచోదకులు జరజాగ్రత్త.

మహాప్రమాదం సుమీ...

మంచులో కనిపించని ఎదురెదురు వాహనాల రాకపోకలు

కాస్త అశ్రద్ధకు చెల్లించక తప్పదు భారీ మూల్యం

మనర్యాష్ డ్రైవింగ్ ఎదుటి వారికి ప్రాణ సంకటం

పెనుబల్లి జనంసాక్షి

## మండల వ్యాప్తంగా సంక్రాంతి ముగ్గులు క్రీడల పోటీలు

**నూతనకల్ జనవరి 16 (జనంసాక్షి)**

నూతనకల్ మండల వ్యాప్తంగా సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు అధిక సంఖ్యలో సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొని అలరించారు గ్రామాలలో గ్రామీణ క్రీడలైన కబడ్డీ వాలీబాల్ క్యారం చెస్ క్రీడలలో యువతి యువకులు పాల్గొని స్నేహభావాన్ని పెంపొందించారు ప్రత్యేకంగా ఎర్రపహాడ్ గ్రామంలో సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా గురువారం గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ఇలాంటి సామూహిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలలో ఐక్యమత్యం స్నేహభావం పెంపొందుతుందని అన్నారు ఆయా గ్రామాలలో మహిళలు యువతులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులను అత్యంత శోభయమానంగా వేసి అలరించారు యువకులు క్రీడలలో పాల్గొని అత్యంత ఉత్సాహాన్ని ప్రదర్శించి ఆటలు ఆడారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు యువతి యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.






## భద్రాద్రిలో కనుల పండుగగా విశ్వరూప సేవ

**భద్రాచలం జనవరి 16 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దక్షిణ అయోధ్యగా భాసి ల్లుతున్న భద్రాచలం క్షేత్రంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన విశ్వరూప సేవ (సకల దేవత అలంకారం) కన్నుల పండుగగా జరిగినది. రామాలయంలోని నిత్య కళ్యాణమండపం వేదిక వద్ద ప్రత్యేక అలంకరణలు చేసి డిజైన్లతో వేదికను అందంగా అలంకరించారు. భద్రాచలంలో తప్ప మరి ఏ క్షేత్రంలో జరగని అరుదైన ఉత్సవం ఈ విశ్వరూప సేవ, ఈ సమయంలో భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉన్న అన్ని రకాల ఉత్సవ విగ్రహాలను ఒక చోటకు చేర్చి అలంకరించి ఏకారాదన చేసే విశేష ఉత్సవమే విశ్వరూప సేవ. వైకుంఠ ఏకాదశి వైభవాన్ని తలపించేలా ఈ ఉత్సవం నిత్యం జరిగే దర్బారు సేవను మహా దర్భారు సేవగా ఆచరిస్తున్నారు. వైకుంఠ ఏకాదశి గతనెల 30న రాగా.. సరిగ్గా 16వ రోజున ద్వాదశి రోజు భద్రాద్రి రాముని సన్నిధిలో ఈ విశ్వరూప సేవ నిర్వహిస్తు న్నారు. బహుళ ద్వాదశి ఘడియలలో ఉత్సవ మూర్తులు అన్నిటిని ఒకే చోటకు చేర్చి ఆరాధన నిర్వహించి చేసే ఈ విశ్వరూప సేవ భద్రాద్రి దేవస్థానంలో ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ఇందుకోసం దేవస్థాన అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి స్వామివారికి ప్రత్యేక ప్రసాదం (కదంబం)ను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ఈ ప్రసాదాన్ని స్వామివారికి నివేదన చేసి భక్తులకు పంపిణీ చేశారు. అత్యంత వైభవోపేతంగా జరిగిన విశ్వరూప సేవ సమయంలో భక్తులు చేసిన జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ నినాదాలు ఆలయ ప్రాంగణం అంతా మారు మ్రోగాయి.

# విద్యాభివృద్ధికి బాసట నిలవాలి

## సర్పంచ్‌లకు పూర్వవిద్యార్థుల సన్మానం




కారేపల్లి, జనవరి16(జనంసాక్షి) : విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులు బాసటగా నిలవాలని పూర్వవిద్యార్థుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, పాటిమీదగుంపు, నానునగర్‌తండా సర్పంచ్ లు కోరం కోటమ్మ, మాలోత్ లలిత, గుగులోత్ సుజాత, మాలోత్ విజయకుమారి లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరితో పాటు పూర్వ విద్యార్థులలో ఎస్సైగా పని చేస్తున్న సీఐగా పదోన్నతి పొందిన పోతుల శ్రీధర్‌ను సత్కరించారు. ఈసందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ బాజుమల్లాయిగూడెం హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణంతోపాటు, అవసరమైన అన్ని మౌళిక వసతుల కల్పనకు శాయశక్తులా కఋషి చేస్తామన్నారు. గ్రామాల్లో కుటుంబ నిర్వహణకు పిల్లలను పనికి తీసుకెళు ్నారని, దాని వలన పిల్లల భవిష్యత్తును నాశనం అవుతుందని, చట్ట ప్రకారం నేరమవుతున్నారు. పిల్లల చదవు, ప్రవర్తనపై తల్లిదండ్రుల నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. అందరి సహకారంతో గ్రామాభివృద్ధి, విద్యాభివృద్ధికి పాటుపడతామని సర్పంచ్‌లు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూక్యా హాస్మీ, పోతుల శ్రీధర్,వేల్పుల ధన రాజు, గుర్రం హరినాథ్, సిలివేరు రమేష్, గుజ్జర్లపూడి మాధవరావు, జ్యోతుల సోమయ్య, తాటికొండ రాణి, పాటి కృష్ణయ్య, మంద అమృతరావు, దుద్దుకూరి సుమంత్, కల్లోజి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.







కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని సాగ ర్రోడ్డులో గల వాసవీమాత ఆలయంలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రతినిధులు నీలా లక్ష్మయ్య, బండారు రాము, మిర్యాల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో సంఘం సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పట్టణ వాసవీక్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. వాసవీక్లబ్ అధ్యక్షునిగా నేలంటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మారం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మిర్యాల నగేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్ట ణాధ్యక్షుడు సముద్రాల ధనయ్య, కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ లతోపాటు ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ, మహిళా, యువజన సంఘాల ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి.

## యువత మంచి మార్గంలో నడవాలి : మాజీ ఉప సర్పంచ్ కాసాల జనార్దన్ రెడ్డి



చండూరు జనవరి 16 (జనంసాక్షి) సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని గుండ్రపల్లి మాజీ ఉపసర్పంచ్ కాసాల జనార్దన్ రెడ్డి నేతృత్వంలో గుండ్రపల్లి ఎంపీటీసీ పరిధి వాలీబాల్ టోర్నమెంట్ గ్రామంలో నిర్వహించారు. శుక్రవారం మీడియాతో జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... దేశాభివృద్ధిలో భాగంగా యువత మంచి మార్గంలో నడుచుకోవాలని, యువత క్రీడల్లో రాణించటానికి తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి వాలీబాల్ టోర్నమెంట్ లో పలు జట్లు తలపడగా మొదటి బహుమతి గెలుపొందిన కురుపాటి రాజకుమార్ టీంకు జనార్దన్ రెడ్డి పదివేల రూపాయలు అందజేశారు. రెండవ బహుమతి గెలుపొందిన దామెర అనిల్ టీంకు పెండ్యాల గీత ఐదు వేల రూపాయలు అందజేశారు. ఇట్టి ప్రోగ్రాంలో పాల్గొన్న గ్రామ యువతకు ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామ పరిశుభ్రతలో సిబ్బంది పాత్ర కీలకం

### గ్రామపంచాయతీ సిబ్బందికి పండుగ కానుక

### గామ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు: జువ్వి నర్సింహ్మా



**చౌటుప్పల్ జనవరి 16 (జనంసాక్షి):** గ్రామపంచాయతీ పరిశుభ్రతలో పారిశుధ్య సిబ్బంది పాత్ర కీలకమని సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సర్పంచ్ జువ్వి నర్సింహ్మా, కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, ఐతరాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్ లు కలిసి గ్రామపంచాయతీ సిబ్బందికి గురువారం పండుగ కానుక అందజేశారు. పండుగ బోనస్ గా నగదుతో పాటు స్వీట్ బాక్స్, మాస్కులను అందజేశారు. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మా మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని మనసారా కోరుకున్నారు. గ్రామంలో మొదటగా కనిపించేది పరిశుభ్రమైన పరిసరాలు, రోడ్లు మాత్రమేనని, వాటివల్లే గ్రామం సుందరంగా కనిపిస్తుందన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారన్నారు. గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటూ గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంత బుచ్చిరెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది సాయి, జంగయ్య, యాదయ్య, శ్రీనివాస్ చారి, రవి, అండమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చండూరు 1వ వార్డులో రంగుల హరివిల్లు



**○ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు**

**○విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన దోటి కిరణ్ కుమార్ యాదవ్**

**చండూరు జనవరి 16 (జనంసాక్షి)** చండూరు మున్సిపల్ కేంద్రంలోని 1వ వార్డులో సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం ఉదయం దోటి కిరణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అట్టహాసంగా జరిగాయి. స్థానిక స్నేహ ప్రోగ్రెసివ్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ పోటీలకు వార్డులోని మహిళల నుండి విశేష స్పందన లభించింది. మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో పోటీ పడ్డారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా సముద్రాల ఉమారాణి, తాడిశెట్టి రజిత, తేలుకుంట్ల రాజకుమారి, దోటి సుజాతమామిడి ప్రమీలలు,వ్యవహరించి ముగ్గుల నైపుణ్యాన్ని పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోటీల్లో కల్లెట్ల సుస్మిత ప్రథమ స్థానంలో నిలిచి రూ. 10,116 నగదు బహుమతిని గెలుచుకోగా, వడ్డేపల్లి అనూష ద్వితీయ స్థానంలో నిలిచి రూ. 5,116 నగదు బహుమతిని, దోటి శోభ తృతీయ స్థానంలో నిలిచి రూ. 3,116 నగదు బహుమతిని సొంతం చేసుకున్నారు. అనంతరం నిర్వాహకులు దోటి కిరణ్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పండుగ సంక్రాంతి**

ఈ పండుగ వచ్చిందంటే చాలు, లోగిళ్లు కొత్త కళను సంతరించుకుంటాయి. ఈ పండుగ శోభను మరింత పెంచేలా చండూరు మునిసిపాలిటీ లో నిర్వహించిన ముగ్గుల పోటీలు అత్యంత ఘనంగా జరిగాయి.చండూరులో జరిగిన ఈ పోటీలకు మహిళల నుండి విశేష స్పందన లభించింది. తమ సృజనాత్మకతకు పదును పెడుతూ మహిళలు వేసిన ముగ్గులు చూపరులను కట్టిపడేశాయి.

**సంప్రదాయ చుక్కల ముగ్గులు**

మన పూర్వీకుల నుండి వస్తున్న సంప్రదాయ చుక్కల ముగ్గులను ఎంతో నైపుణ్యంతో తీర్చిదిద్దారు. ఆ గీతల లాలిత్యం మన ఆచారాలను గుర్తుచేసింది.కేవలం సంప్రదాయమే కాకుండా, పర్యావరణం మరియు ప్రకృతి దృశ్యాలను ప్రతిబింబించేలా వేసిన "కాన్సెప్ట్ ముగ్గులు" ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

రంగురంగుల పొడులతో నేలతల్లిని పరవశింపజేసిన తీరు అందరినీ ఆకట్టుకుంది.సంక్రాంతి మరియు సంక్రాంతి కేవలం పంటల పండుగ మాత్రమే కాదు, ఇది మార్పుకు సంకేతం. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే ఈ పుణ్యకాలంలో, చీకటి (చలి) తొలగి వెలుగు (వేసవి) వైపు పయనించే సమయం ఇది.

**ముగ్గుల పరమార్థం**

ఇంటి ముందు వేసే ముగ్గు కేవలం అలంకరణ కాదు. అది లక్ష్మీదేవికి స్వాగతం పలుకుతుంది. బియ్యం పిండితో వేసే ముగ్గులు చీమలకు, చిన్న జీవులకు ఆహారంగా మారి "భూతదయ"ను చాటుతాయి. ముగ్గుల మధ్యలో పెట్టే గొబ్బెమ్మలు ప్రకృతి గౌరవానికి, పాడిపంటల సమృద్ధికి ప్రతీకలు. చండూరులో జరిగిన ఈ కార్యక్రమం కేవలం పోటీలా కాకుండా, మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేసే ఒక వేడుకలా సాగింది. గెలుపు ఓటములకు అతీతంగా మహిళలు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి సంబరాలను అంబరానంటేలా.. చేశారు.



# సంక్రాంతి కానుకగా యువకులకు క్రికెట్ బ్యాట్లు

## సులానగర్ సర్పంచ్ గుగులోత్ లక్ష్మా నాయక్ బహుకరణ



**టేకులపల్లి,జనవరి 16(జనంసాక్షి):** మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సులానగర్ యువ క్రీడాకారులకు నూతనంగా గెలుపొందిన సులానగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు లక్ష్మా నాయక్ యువతను ప్రోత్సహిస్తూ వారికి క్రికెట్ బ్యాట్ లను అందజేశారు. క్రికెట్ ఆడుకునేందుకు బ్యాట్లు లేవని యువకులు10 రోజుల క్రితం సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన సర్పంచ్ లక్ష్మా నాయక్ సంక్రాంతి కానుకగా ఇస్తానని ఇచ్చిన మాటను తన సొంత ఖర్చులతో యువకుల కోరికను తీర్చారు.ఈ సందర్భంగా యువకులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిగమించాలని, అందుకు తన వంతు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని అన్నారు. క్రీడలతో శారీరిక దారుఢ్యం తో పాటు, మానసిక ఉత్సాహాన్ని పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బల్లెం భిక్షం, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కుమ్మరి కిరణ్, ఉండేటి బసవయ్య, తోడేటి యాకోబు,బానోతు హనుమ,కుమ్మరి చౌదరి,కొట్టే సురేష్,గుగులోతు వినోద్, కాలే వంశీ కుమార్, ఉబ్బని శేఖర్, జంగం శ్రీనివాస్, క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి



**సూర్యాపేట(జనంసాక్షి):** మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని 45 వార్డులో ఆ కాలనీవాసులు వారి ఇంటి ముందు వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులతో పాటు నూతన సంవత్సర క్యాలెండర్ ను వారికి అందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలలో అతిపెద్ద పండుగైన సంక్రాంతి పండుగ మహిళలకు ఎంతో ఇష్టమైన ముగ్గుల పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షం, వెంకటేష్ , సందీప్ ,కార్తీక్ ,కళ్యాణ్ వేణు ,స్వాతి ,ముఖేష్ ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

## జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



**కారేపల్లి, జనవరి 16 (జనంసాక్షి) :** ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం కారేపల్లి మండల మాణిక్యారంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అమరజీవి కామ్రేడ్ రేపాకుల లాలయ్య స్మారకంగా ముగ్గులు, తాడులాగుడు(టగ్గాపోర్), చెంచా ఆట, కుర్చీ ఆట వంటి క్రీడలను నిర్వహించారు. పోటీల ప్రారంభ సూచికంగా ఐద్వా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ జెండాలను ఎగరవేసినారు. ఈసందర్భంగా ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావులు మాట్లాడుతూ హైదరాబాద్లో ఈనెల 25 నుండి 28 తేదిలలో ఐద్వా 14 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. మహిళల హక్కుల, సమస్యలపై ఐద్వా నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. సమాజంలో సగ భాగం ఉన్న మహిళలు తమ శక్తిని ప్రపంచానికి చాటాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నాయకులు కరపటి సీతారాములు, వద్దూరి వీరబాబు, పోతర్ల నాగేశ్వరరావు, మేకల స్వరూపరాణి, టాకూరి లక్ష్మి, లావణ్య, మౌనిక, వార్డు మెంబర్లు అజ్మీర జ్యోతి, భూక్యా విజయ గ్రామ పెద్దలు మేకల వీరన్న, ఈధర చలపతిరావు, రేపాకుల వీరభద్రం, భూసరాజు రామకఅష్ట ,శ్రీను, జ్యోతిబాస్, అశోక్, రమేష్, రవి, లింగయ్య, ప్రదీప్, వెంకటేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సామ్యాతండాలో సంక్రాంతి సంబురాలు

**కారేపల్లి, జనవరి16(జనంసాక్షి) :** కారేపల్లి మండలం సామ్యాతండాలో సంక్రాంతి సంబురాలను సందడిగా నిర్వహించారు. గ్రామంలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, తాడులాగుడు నిర్వహించారు. పోటీలను ఆలయ చైర్మన్ ధరావత్ కళ్యాణ్ ప్రారంభించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను భాగ్యనగర్తండా సర్పంచ్ భానోత్ హీరాలాల్, వార్డు సభ్యులు లకావత్ సుమ అప్పారావు, పద్మ వెంకన్న లు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ గుగులోత్ బిక్కులాల్, జర్నలిస్టులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరి శ్రీనివాసరావు, బానోత్ బాలు నాయక్, కమిటీ గౌరవాధ్యక్షులు భూక్య సక్రియ, గ్రామ పెద్దలు బానోత్ రాందాస్, గుగులోత్ రమేష్, నూనావత్ నాగేష్, బానోతు సుమ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి



**నేరేడుచర్ల (జనంసాక్షి )** మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు.నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని సిపిఎం జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సిపిఎం అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ఆయన అన్నారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలే ప్రధాన ఏజెండగా పనిచేసే వ్యక్తులను రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందాయని అన్నారు డబ్బు మద్యానికి ప్రలోభాలకు గురికాకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే అభ్యర్థులను ఎన్నుకున్నట్లయితే మునిసిపాలిటీలో వారి సమస్యలను ప్రశ్నిస్తారని అన్నారు కుల మత ప్రాంతీయ తత్వాలనుకు వ్యతిరేకంగా అభివృద్ధికి పాటుపడే అభ్యర్థులని రానున్న మున్సిపాలిటీలో ఎన్నుకోవాలని ఆయన కోరారు ఈ సమావేశానికి మొగిలిచర్ల రుద్రమ్మ అధ్యక్షత వహించగా సిపిఎం పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నగేష్ శాఖ కార్యదర్శి ఆఫీస్ నీలా రామ్మూర్తి కుంకు తిరుపతయ్య చంచల కృష్ణవేణి ఆనెగంటి మేనయ్య గుర్రం ఏసు ఆజోజ్ శ్రీనివాస్ కోదాటి సైదులు గొట్టే లింగయ్య ఎస్కే జానీ వజ్రం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# స్వీయ క్రమశిక్షణ ఉంటే రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చు

## ఎస్ ఐ మేడా ప్రసాద్

**బూర్గంపహాడ్ జనవరి 16 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని, ప్రతిఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్ ఐ మేడా ప్రసాద్ అన్నారు. శుక్రవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామలో ఎస్ పి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు హెల్మెట్ వినియోగం, సీట్ బెల్టు ప్రాధాన్యత, గోల్డెన్ అవర్, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో స్వీయక్రమశిక్షణ కలిగి ఉంటే ప్రమాదాలను చాలావరకు నియంత్రించవచ్చని, వీధుల్లో వాహనాలు నడిపే సమయంలో పోలీసులు ఉన్నా లేకపోయినా నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి వాహనదారుడు పాటించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్లోడ్, ఓవర్స్పీడ్ వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరిస్తూ తమతో పాటు కుటుంబాన్ని గుర్తుంచుకుని వాహన డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో అదనపు ఎస్ ఐ దేవ్ సింగ్, అంజనాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ బానావత్ నరసింహ నాయక్, వై ఎఫ్ సి హెచ్ వ్యవస్థాపకులు తేజావత్ జానకిరామ్ నాయక్, యువత, గ్రామస్తులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.




# చింతకాని మండల కేంద్రం లో ఘనంగా సంక్రాతి వేడుకలు

## గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన చింతకాని సర్పంచ్ మనోహర్



**చింతకాని , జనవరి 16 (జనంసాక్షి)** చింతకాని మండల కేంద్రంలో కిలారు మనోహర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాతి సంబరాలు.సంక్రాతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో రామాలయం సెంటర్ వద్ద పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలను నిర్వహించారు.ముగ్గుల పోటీలను సర్పంచ్ కిలారు మనోహర్ కుటుంబ సభ్యులు దగ్గర ఉండి ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన అనంతరం చింతకానిసర్పంచ్ కిలారు మనోహర్ మాట్లాడుతూ మన మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో చింతకాని గ్రామాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తానని మరిన్ని నిధులు చింతకాని గ్రామానికి ఇవ్వడానికి భట్టి విక్రమార్క సిద్ధంగా ఉన్నారని తెలిపారు.అనంతరం సంస్కృతి కార్యక్రమాలు మరియు డాన్స్ బేబీ డాన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొగునిటీ సంఘం అధ్యక్షులు కిలారు జగన్ మోహన్ రావు, మాజీ సర్పంచ్ సరోజినీ, ఉప సర్పంచ్ కోలా ఉమారాణి,టిడిపి సీనియర్ నాయకులు మల్లెల సత్యనారాయణ, బండి ప్రసాద్, టీడీపీ జానిమియా,జక్కి వీరబాబు, మాజీ ఎంపీటీసీ రాంబాబు,బంధం నాగేశ్వరావు, లగడపాటి నాగేశ్వరావు,వెన్నెబోయిన సురేందర్, రాజు,ఆడెపు శ్యామ్,కోల నాగేశ్వరావు,బండి వెంకటేశ్వర్లు,బండి రమణ,గంధసిరి శ్రీను,కోలుకుల వెంకటేశ్వర్లు,పోతురాజు గోపాల్ రావు , మనోహర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# ఒక్కరి కోసం అందరం- అందరి కోసం ఒక్కరు

## రమేష్ సంస్మరణ సభలో యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని



**టేకులపల్లి,జనవరి 16(జనంసాక్షి):** తెలంగాణ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సొసైటీ ఒక్కరి కోసం అందరం- అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో ఈ పథకాన్ని ప్రారంభించి ఇప్పటివరకు మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్రవ్యాప్తంగా యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సొసైటీ సభ్యులకు మూడు కోట్లకు పైగా సంఘీభావ విరాళాలను అందించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర యుటిఎఫ్ ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో టేకులపల్లి లోని ప్రాథమిక పాఠశాల టేకులపల్లి నందు ఇటీవల మరణించిన గుగులోత్ రమేష్ కుటుంబానికి ?600,000/- (ఆరు లక్షల) రూపాయల చెక్కును టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సొసైటీ ఆధ్వర్యంలో మృతుని భార్య రోజా కు అందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభ కు జిల్లా కుటుంబ సంక్షేమ నిధి సొసైటీ కన్వీనర్ డి.దాసు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సంస్మరణ సభలో ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని పాల్గొని మాట్లాడుతూ ఒక సామాజిక స్పృహ కలిగిన సంఘంగా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఈ పథకమును అత్యంత పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక్కరి కోసం అందరం- అందరికోసం ఒక్కరు అనే నినాదంతో ఈ పథకం ప్రారంభించి రెండున్నర సంవత్సరాలు పూర్తయినదని తెలిపారు. అనుకోని సంఘటనల వలన మరణించిన వారి కుటుంబాలకు ఆరు లక్షల రూపాయలు, వారికి ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక సహాయం వచ్చేవరకు వారి కుటుంబ పోషణకు ఎంతగానో ఉపయోగపడుతున్నా యని తెలిపారు. ప్రస్తుతం ఆకస్మికంగా చనిపోయిన లేదా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల ఉద్యోగులకు రావలసిన ప్రభుత్వ సహాయం వెంటనే రాని సందర్భం ఉన్నదని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం ఉపాధ్యాయ ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పిఆర్సి 2023ను మంచి ఫిట్మెంట్తో వెంటనే ప్రకటించాలని, పెండింగ్లో ఉన్నటువంటి ఐదు డిఏలను వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే వారి ఖాతాలలో జమ చేయాలని,పదవి విరమణ చెందిన వారి బకాయిలు వెంటనే చెల్లించాలని, ఉపాధ్యా యులకు సంబంధించిన జిపిఎఫ్,టీఎస్జిఎల్ఐ, జిఐఎస్ వంటి వంటివి గత రెండు సంవత్సరాల కాలంగా పెండింగ్లో ఉన్నాయని వెంటనే జమ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తరగతి ఉపాధ్యాయుడు ఉండే విధంగా తగు చర్యలు తీసుకొని అభివృద్ధి పరచాలని కోరారు.నూతన విద్యా విధానం 2020ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయాలని కోరారు. 2010 కి ముందు నియామక మైన వారిని ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయించాలని కోరారు. ఈ సంస్మరణ సభలో టేకులపల్లి మండల విద్యాశాఖ అధికారి ఏ జగన్, రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా అధ్యక్షులు బి మురళీమోహన్,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లంపాటి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వి వరలక్ష్మి,ఎం రాజయ్య,జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎఫ్ డబ్ల్యూ ఎస్ జాయింట్ సెక్రెటరీ ఎన్ కృష్ణ జిల్లా కార్యదర్శిలు హాథిరాం, పి జయరాజు, ఎం పద్మా రాణి ,ఎస్ కే పాషా, డి తావూరియా, రాష్ట్ర కమిటీ సభ్యులు బి కిషోర్ సింగ్, టేకులపల్లి మండల బాధ్యులు డి హరి, టి లక్ష్మణ్,ఇల్లెందు మండల బాధ్యులు ఈ రాంబాబు,కే వెంకటేశ్వర్లు,ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ బి రామచందర్,జిల్లా సోషల్ మీడియా సభ్యులు బి మంగీలాల్, జిల్లా కమిటీ సభ్యులు ఏ వీరన్న ,గుండాల మండల బాధ్యులు రూప్సింగ్, సభ్యులు భానుప్రియ, గుగులోత్ రమేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రితుమ్మలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వీఎం బంజర్ కమ్మ సేవా సమితి



**పెనుబల్లి జనవరి16 (జనంసాక్షి)** పెనుబల్లి మండలం వీఎం బంజర్ కాకతీయ కమ్మ సేవా సమితి పాలక వర్గ సభ్యులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, యువ నాయకులు తుమ్మల యుగంధర్ ల సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గండుగులపల్లిలో తుమ్మల నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి కుటుంబ సభ్యులకు సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేసారు.



ఈ రోజు బహుజన్ సమాజ్ పార్టీ మండల సీనియర్ నాయకులు గట్లమల్లెపల్లి గ్రామానికి చెందిన ఇరిగి యాదయ్య గారి అంతక్రియలలో బియస్.పి మాజీ రాష్ట్ర అధ్యక్షులు మాసారం సిద్ధార్థ పులే గారు పాల్గొని నీలి కండువా కప్పి జోహార్లు అర్పించి ఆ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటానని బరోసా ఇచ్చారు. ఆయనతో పాటు ఆకులపల్లి నరేష్, యన్ సిద్ధార్థ పులే,ఇరిగి సుధాకర్,పాండు,కట్ట యాదయ్య మరియు బుషిపక నరసింహ పాల్గొన్నారు..

నాంపల్లి మండలం జనంసాక్షి

# రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలి



**చిలుకూరు,జనవరి 16(జనంసాక్షి):** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వివిధ ప్రభుత్వ విభాగాల సమక్షంలో "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ అధికారులు నిర్వహించారు. ఈ సంధర్భంగా తహశీల్దార్ ధృవ కుమార్, ఎస్ఐ హనుమానాయక్ మాట్లాడుతూ ప్రజలు రోడ్డు భద్రతపై మరింత బాధ్యతగా వ్యవహరించాలని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకునే విధంగా వాహనాలు నడపాలని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామంటూ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కార్యాలయ సూపరింటెండెంట్ టి.ప్రతాప్ సింగ్, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన ముగ్గుల పోటీలు



**మునగాల, జనవరి 16 (జనంసాక్షి)** మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలను గ్రామ సర్పంచి వేమూరి సత్యనారాయణ ప్రారంభించి. మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం సంతోషదాయకమని. అలాగే సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీతి అని. అలాగే పల్లెలలో మహిళలు రంగురంగుల ముగ్గులతో ఇంటి ముందు వాకిట్లో వేయడం ఆనవాయితీ అని అలాగే రైతులకు పండించిన పంట. ఇంటికి చేరి ఆనందంగా ఉండటం ఇలాంటి సమయంలో ఈ పండుగ రావడం విశేషమని పెద్ద ఎత్తున రైతులు మహిళలు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారు వ్యాపార ఉద్యోగంలో ఉన్నవారు ఎక్కడ ఉన్న ఈ సంక్రాంతి పండుగకు తమ సొంత గ్రామాలకు చేరుకొని పెద్ద ఎత్తున పండుగ జరుపుకోవడం విశేషమని. అలాంటి సమయంలో మహిళలను ఉత్సాహ పరిచేందుకు ఇలాంటి పోటీలను ఏర్పాటు చేసి వారికి బహుమతులను ప్రధానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భం గా గెలిచిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందచేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేవూరి కళ్యాణి వీరబోయిన నరేష్ బహుమతులు దాతలు రేవూరి కళ్యాణి బాబు. కిన్నెర యమున నాగరాజు కిన్నెర రమాదేవి వెంకటేష్. లు. నిర్వాహకులు కిన్నెర. మనోజ్ కిన్నెర హరీష్. కిన్నెర మహేష్, కిన్నెర శీను. మిర్యాల వెంకీ. కిన్నెర జనార్ధన్. గ్రామ పెద్దలు. వీరబోయిన వీరస్వామి. వినోద్. నాగరాజు. లింగయ్య. రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## చిన్న నిర్లక్ష్యం కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిలిస్తుంది

### - మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య

**భద్రాచలం జనవరి 16 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒక చిన్న నిర్లక్ష్యం కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తున్నదని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు. శుక్రవారం కనుమ పండుగ సందర్భంగా రవాణా శాఖ భద్రాచలం యూనిట్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు-37లో భాగంగా కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారులు, సాధారణ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ లయన్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ? సంక్రాంతి, కనుమ వంటి పండుగలు ప్రతి ఇంటా ఆనందం, సంతోషాలు నింపే పర్వదినాలని,ఈ సంక్రాంతి సంతోషాలు మరల వచ్చే సంక్రాంతి వరకు ప్రతి కుటుంబంలో కొనసాగాలంటే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. యువత తమ కుటుంబాలకు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తుకు కూడా రక్షణ అని గుర్తుంచుకోవాలన్నారు.యువత జీవితం అమూల్యమైనదని, ఒక చిన్న నిర్లక్ష్యం కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిలిస్తుందని తెలిపారు. యువత రోడ్డు ప్రమాదాలకు కారకులు కాకుండా, రోడ్డు భద్రతకు రక్షకులుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. ద్వి చక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనాల్లో సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని,అతివేగం, సెల్ఫోన్ వినియోగం, నిర్లక్ష్యం ప్రాణాంతకమని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తేనేమన కుటుంబాలు, సమాజం సురక్షితంగా ఉంటాయని, పండుగల ఆనందాలు శాశ్వతంగా నిలుస్తాయన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్బి. రాజశేఖర రెడ్డి పాల్గొన్న వారితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది భీముడు తదితరులు పాల్గొన్నారు.



# చదువే పేద కుటుంభాలలో వెలుగు

యువ చైతన్య వేదిక ఆధ్వర్యంలో
సంక్రాంతి పండుగ సందర్భంగా
ప్రభుత్వ ఉద్యోగుల అభినందన సభ

**పెన్ పహాడ్ జనవరి 16 (జనంసాక్షి)**
చదువే పేద కుటుంబాలలో వెలుగులు నింపుతాయని, సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో నిలబెడతాయని, ప్రముఖ వైద్యులు దాచెపల్లి సుధీర్, యువ చైతన్య వేదిక అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ లు అన్నారు. మండల పరిధిలో ని నాగులపాటి అన్నారం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ధనియాకుల గురువయ్య లక్ష్మమ్మ ల సంక్రాంతి క్రీడలు ప్రభుత్వ రంగం లో విధులు నిర్వర్తిస్తున్న గ్రామ ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వివిధ కుటుంభ నేపద్యాలు కలిగి, అనేక ఆటుపోటులను అవమానాలను అధిగ మించి, ప్రభుత్వ రంగంలో ఉద్యోగం సాదించా లనే వారి తపన, క్రమశిక్షణ,నేటి తరానికి ఆదర్శమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబ అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన ప్రమాణాలతో కూడిన చదువు అవసరమని చదువు ఉద్యోగంతో పాటు సంస్కారాన్ని నేర్పాలని సమాజ అభివృద్ధికి దోహదపడాలి అని అన్నారు. చదువు ద్వారా వచ్చిన విజ్ఞానం సమాజంలో జరుగుతున్న అసమానతల పై నిరంతరం పోరాటం చేస్తుందని ప్రజలను ఐక్యపరుస్తుందని ఆకాంక్షించారు. వివిధ ఉద్యోగాలలో స్థిరపడి అనేక రంగాలలో రాష్ట్ర నలుమూలలో సేవలందిస్తున్న వారిని అభినందించారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు, యువతలో స్కిల్ డెవలప్మెంట్ పెంపొందే విధంగా గ్రామ అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర క్రియాశీలకంగా మారాలని అన్నారు. సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ ఉద్యోగుల సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక, ముగ్గుల పోటీల విజేతల కు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ధనియాకుల సత్యనారాయణ, యువ చైతన్య వేదిక నాయకులు చెర్వుపల్లి సాయి, నాగరాజు, గుండెబోయిన మహేష్,ఐతబోయిన సతీష్ సన్నాయిల హేమంత్, చింటు, కాంగ్రెస్ నాయకులు నకెరెకంటి వెంకన్న (కేకే), బొమ్మకంటి కృష్ణయ్య, సిపిఎం నాయకులు ఐతబోయిన సత్యం, రవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నకెరెకంటి భార్గవ్, విద్యార్థి సంఘం నాయకులు మామిడి శోభన్ బాబు, గణేష్ యువజన సంఘనీ వ్యవస్థాపక అధ్యక్షులు కలంచెర్వు సౌదయ్య, గ్రామ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...







## జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం

**దేవరకొండ జనవరి 16(జనంసాక్షి)**
బెస్ట్ సర్వీస్ సొసైటీ, జాతీయ అవార్డు గ్రహీత, వీడిఎస్ కోఆర్డినేటర్ డా. లావుడి బాషా చౌహన్ కు లావుడి తండా సర్పంచ్ శ్రీహరి ఆధ్వర్యంలోశుక్రవారం ఘనంగా సన్మానించారు. విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ఎస్ ఎస్ వి వై వారి ఆర్థిక సహకారంతో నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పట్టణ, పరిసర ప్రాంత యువతకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత కుట్టుమిషన్, బ్యూటీషియన్, నర్సింగ్, కంప్యూటర్ శిక్షణల కేంద్రాన్ని నడుపుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తున్న లావుడి బాషా కు లావుడి చాందు నాయక్, బిచ్య నాయక్,మంగ్త నాయక్, భూపతి,మాక్ల నాయక్,రవీందర్, లింగారాజ్, తులసి రామ్,జానకి రామ్,వెంకట రామ్, యూగేందర్, సేవా నాయక్, గ్రామ పెద్దలు తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరవొద్దు



**మునగాల, జనవరి 16( జనం సాక్షి):**
రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులను త్వరగతిన ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడడంలో ప్రజలు బాధ్యతగా ఉండాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. రోడ్డు భద్రత అరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం నందు ఉద్యోగులకు హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ పట్టుకోవడం, ప్రమాద సమయంలో గోల్డెన్ హవర్, ప్రయాణ సమయల్ రోడ్డు వినియోగం మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు త్వరితగతిన క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడంలో పౌరులు బాధ్యతగా ఉండాలని గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైం లో చికిత్స అందించి ప్రాణదాతలు కావాలని కోరారు. అజాగ్రత్తల వల్లనే ఎక్కువ రోడ్డు ప్రమాదాల సంభవిస్తున్నాయని ప్రతి ఒక్కరు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందాలని. హెల్మెట్ ధరించడం సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరవద్దని ఇవి రక్షణగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# అజాగ్రత్త వద్దు - రోడ్డు భద్రత నియమాలు పాటించండి



- ○ అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన
- ○ టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ

**టేకులపల్లి,జనవరి 13(జనంసాక్షి):**
రోడ్డు మీద ప్రయాణం చేసే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలని, అజాగ్రత్తలతో ప్రమాదాలు తెచ్చుకోవద్దని టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ అన్నారు. 'అరైవ్ అలైవ్ ' రోడ్డు భద్రత కార్యక్రమాలలో భాగంగా ఈనెల 13 నుండి 24 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించే భాగంలో శుక్రవారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో నిర్వహించారు.రోడ్ ప్రమాదాలు జరుగకుండా వుండాలంటే అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. రోడ్ ప్రమాదాలను నిరోధించా లంటే రాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్,మూల మలుపుల వద్ద క్రాస్ చేయవద్దని మద్యం సేవించి వాహనాలను నడపరాదని, ఈ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి ఒక్కరూ ముందుగా జాగ్రత్తగా ఉండాలని, జాగ్రత్తలు పాటించడం వలన రోడ్ ప్రమాదాలను నివారించవచ్చునన్నారు.సెల్ ఫోన్లు మాట్లాడుకుంట డ్రైవింగ్ చేయరాదన్నారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా లైసెన్స్,ఆర్ సి, ఇన్సూరెన్సు కలిగి ఉండాలనిసూచించారు. ఎలాంటి అవగాహన లేకుండా వాహనాలు నడపటం మూలాన దేశంలో ప్రతీ నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతోందన్నారు.విద్యార్థి దశలోనే రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని, అవగాహన లోపం, యువకులు ఎక్కువగా రాస్ డ్రైవింగ్ మూలాన ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు
రోడ్డు ప్రమాదాల్లో ప్రముఖులు కూడా బిడ్డలను కోల్పోయి దుఃఖంలో మునిగిపోతున్నారని, పిల్లల పట్ల తల్లిదండ్రులు సైతం జాగ్రత్తలు సూచించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సులానగర్ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ దినేష్, బోడ భీముడు నాయక్, మాలోతు చందులాల్ నాయక్, బానోతు హనుమ నాయక్, మాలోతు రాందాస్ నాయక్, గ్రామస్తులు, వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






## భువనగిరి జిల్లా కేంద్రం లో జనకళ్యాణ్ దివస్ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామి

**భువనగిరి, జనవరి 16(జనంసాక్షి)**
భువనగిరి జిల్లా కేంద్రం లో జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామి అధ్యక్షతన"జనకళ్యాణ్ దివస్ కార్యక్రమం" సందర్భంగా బిఎస్ పి పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేట్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ బిఎస్పి అధినేత్రి యూపీ మాజీ ముఖ్యమంత్రి కుమారి మాయావతి జన్మదినం బహుజనులకు పండుగ రోజు మా దశ దిశ మాయావతి అన్నారు. బెహన్ జీ ముఖ్యమంత్రి అయ్యాక 3 నెలల్లో 7 లక్షల ఎకరాలు పట్టా చేసి పంపిణీ చేసిందన్నారు. షాదీ ముబారక్, బీసీ లకు రేషన్ పంపిణీ లో 27%రిజర్వేషన్ల కేటాయింపు, ఆడపిల్లలకు వాహనాలు, కాన్షీరాం పేరుతో హాస్పిటల్ పెట్టడం,మహనీయలతో జిల్లాల ఏర్పాటు, అశోకుని వలె ప్రేరణ కలిగించేలా 2 వేల ఎకరాలతో ప్రేరణ స్థలం, గౌతమ బుద్ధ యూనివర్సిటీ అత్యద్భుతమైన రోడ్డు రవాణా, లా అండ్ ఆర్డర్ కంట్రోల్ యూపీ ప్రజల పైన ఎలాంటి దాడులు జరుగకుండా చేసిందన్నారు. తన ప్రభుత్వం లో క్రిమినల్స్ ని జైలులో వేసి కట్టుదిట్టమైన పాలన అందించిందన్నారు.తెలంగాణ లో ప్రభుత్వం ఏర్పడితే రాజ్యాంగాన్ని అమలు పరుస్తూ విద్యా వైద్యం ఉచితంగా అందిస్తామని , నిరుద్యోగాన్ని నిర్మూలిస్తాం అని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బిఎస్ పి ని గెలిపించాలని పట్టణాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్ , జోనల్ ఇంచార్జి లు దయాకర్ మౌర్య , బొడ్డు కిరణ్ ,కత్తుల కాన్షీరాం , కోనేటి సుజాత , భువనగిరి,సికింద్రాబాద్, నల్గొండ, సూర్యాపేట జిల్లా ఇంచార్జి లు, నల్గొండ జిల్లా అధ్యక్షుడు రావుల పాటి రవిశంకర్, ఎర్ర రాంబాబు, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు బండారి శ్రీనివాస్,నియోజకవర్గ ఇంచార్జి లు,నియోజకవర్గ అధ్యక్షులు మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలోవ్యవసాయకూలి

## సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మృతి

**పెనుబల్లి, జనవరి 16(జనంసాక్షి)**



రోడ్డు ప్రమాదం లో పెనుబల్లి గ్రామానికి చెందినవ్యవసాయ కూలి, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మా ర్త నారాయణ మృతి చెందిన సంఘటన లంకపల్లి గ్రామంలో జరిగింది, వివరాల ప్రకారం పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన మార్త నారాయణ వ్యవసాయ కూలి పనులతో పాటు సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో రోడ్డు పనులలో కాంట్రాక్టర్ వద్ద డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం పని నిమిత్తం నారాయణ, మరోవ్యక్తి ద్విచక్ర వాహనంపై కిష్టారం వెళు తుండగా మార్గమధ్యలో లంకపల్లి వద్ద వాహనాన్నివెనుక నుండి కంటైనర్ లారీ ఢీకొట్టడనీ తొ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో నారాయణకు తీవ్ర గాయాలు అయ్యి పెనుబల్లి వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో వ్యక్తికి స్వల్పగాయాలయ్యాయి, మృతుడు నారాయణకు భార్య, అయిదుగురు కుమార్తెలు ఉన్నారు.వ్యవసాయ కూలి పనులతొ పాటు, కాంట్రాక్టర్ వద్ద డ్రైవర్గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న నారాయణ తన యుక్త వయసు నుండి కాంగ్రెస్ పార్టీ పై ఉన్న అభిమానంతో పార్టీకార్యకర్తగా పనిచేస్తూ ఇప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తగానే మిగిలిపోయాడు. నారాయణ మృతితో కుటుంబ సభ్యులకు ఆసరా లేకుండా పోయింది.

# ఉద్యోగ లోకానికి ధైర్యంగా నిలిచిన నేత గుంటుపల్లి"

- ఖమ్మం టీఎన్జీవోస్ కు కొత్త శ్వాస
- అప్రతిహత ప్రస్థానానికి ఏడాది
- టీఎన్జీవోస్ లో గుంటుపల్లి మార్క్ నాయకత్వం

**ఖమ్మం, జనవరి 17 (జనంసాక్షి):**
ఉద్యోగి అంటే కేవలం ఒక ఫైలు నడిపే వ్యక్తి కాదు? అతడి వెనుక ఒక కుటుంబం, ఒక భవిష్యత్, ఒక భరోసా అవసరం. ఆ భరోసానే తన బాధ్యతగా తీసుకున్న నేత గుంటుపల్లి శ్రీనివాసరావు. ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు ఆయన సాగించిన పోరాటమే నేడు ఒక ఉద్యమంగా రూపాంతరం చెందింది. 2025 జనవరి 17 నాటికి ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నూతన కార్యవర్గం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. ఈ ఏడాది కాలం ఉద్యోగ సంఘాల చరిత్రలో గుంటుపల్లి యుగంగా గుర్తుండిపోయేలా అనేక చారిత్రక ఘట్టాలకు వేదికైంది. మాటలతో కాదు.. కార్యాచరణతో, హామీలతో కాదు.. ఫలితాలతో, ఉద్యోగుల హృదయాల్లో గుంటుపల్లి తనకంటూ ఒక అపూర్వ స్థానాన్ని సంపాదించుకున్నారు.

**ప్రతి ఉద్యోగికి అండగా..**
గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా టీఎన్జీవోస్ కార్యాలయం ప్రతి ఉద్యోగికి ఓ ఆశ్రయంగా మారింది. "సమస్య ఉందా? రండి, మాట్లాడుకుందాం" అనే నమ్మకాన్ని ఉద్యోగుల్లో నాటిన నాయకత్వం గుంటుపల్లిదే. ప్రతిరోజూ యూనియన్ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ, చిన్న ఉద్యోగి సమస్య నుంచి క్లిష్టమైన పరిపాలనా సమస్య వరకు స్వయంగా తెలుసుకుని పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నించడం ఆయన ప్రత్యేకత."మాకు ఎవరు లేరు అనుకున్న వేళ గుంటుపల్లి ఉన్నారు" అనే మాట నేడు ఖమ్మం జిల్లా ఉద్యోగుల్లో ఒక నినాదంగా మారిందంటే అది ఆయన సంపాదించిన విశ్వాసానికి నిదర్శనం.

**సకల ఉద్యోగుల వన సమారాధన.. గుంటుపల్లి ఘనత**
గుంటుపల్లి నాయకత్వంలో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ సాధించిన అతి పెద్ద విజయం ? సకల ఉద్యోగుల వన సమారాధన. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, గెజిటెడ్ అధికారులతో కలిపి సుమారు 16 వేల మంది ఒకే వేదికపై సమీకృతమయ్యారు. ఈ మహా వేదిక జిల్లా మంత్రుల సమక్షంలో ఉద్యోగుల సమస్యలను నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లింది. సమస్యలపై సానుకూల హామీలు లభించడమే కాకుండా, ఉద్యోగ సంఘాల ఐక్యతకు ఇది ఒక మైలురాయిగా నిలిచింది.

**ఉద్యమ స్ఫూర్తితో కొనసాగిన పోరాటాలు**
రాష్ట్ర టీజీఈ జెఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావుల పిలుపు మేరకు ఖమ్మం ఐడీఓసీ నుంచి నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ జిల్లా చరిత్రలోనే ఒక సంచలనం సృష్టించింది. వేలాది మంది ఉద్యోగులు రోడ్లపైకి వచ్చి తమ హక్కుల కోసం గళమెత్తారు.
అదే విధంగా టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహా ఉద్యోగ సదస్సు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించక తప్పలేదు. ఈ అన్ని ఉద్యమాలకు ముందు వరుసలో నిలిచింది గుంటుపల్లి నాయకత్వమే.

**మహిళా ఉద్యోగులకు పెద్దపీట**
యూనియన్ అంటే కేవలం ఆందోళనలు కాదు? అది ఒక వ్యవస్థ. ఈ వ్యవస్థను బలోపేతం చేయడంలో గుంటుపల్లి ప్రత్యేక శ్రద్ధ వహించారు. విభిన్న శాఖల ఫోరమ్‌ల ఏర్పాటు, ప్రత్యేక మహిళా విభాగం నిర్మాణం ద్వారా మహిళా ఉద్యోగుల సమస్యలకు ఒక శాశ్వత వేదికను కల్పించారు. ఇది ఖమ్మం జిల్లాలో ఉద్యోగ సంఘాల చరిత్రలో ఒక ప్రగతిశీల అడుగుగా నిలిచింది.

**సర్వమత సామరస్యానికి నిలువెత్తు ప్రతీక**
ఉద్యోగుల మధ్య ఐక్యత కేవలం కార్యాలయ గోడలకే పరిమితం కాకూడదన్న భావనతో గుంటుపల్లి నాయకత్వంలో బతుకమ్మ ఉత్సవాలు, ఇఫ్తార్ విందు, సెమీ క్రిస్మస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఖమ్మం జిల్లాను సర్వమత సమ్మేళనానికి ఆదర్శంగా నిలిపాయి.

**ఈ ఫలితాలే గుంటుపల్లి నాయకత్వానికి గుర్తింపు**
65 మంది పంచాయతీ సెక్రటరీల రెగ్యులరైజేషన్:
ఎన్నో నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను జిల్లా కలెక్టర్‌తో సుహృద్భావ చర్చలు జరిపి పరిష్కరించడం గుంటుపల్లి నాయకత్వంలోనే సాధ్యమైంది.

**సొంతింటి కలకు బాటలు:**
టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ద్వారా రాజీవ్ స్వగృహ ప్రాజెక్టులో గెజిటెడ్, నాన్-గెజిటెడ్ ఉద్యోగులకు ప్లాట్లు లభించేలా చేసి, వందలాది ఉద్యోగుల జీవితాల్లో భద్రతను నింపారు.

**గుంటుపల్లి అంటే నమ్మకం**
నేడు ఖమ్మం జిల్లా ఉద్యోగుల్లో గుంటుపల్లి అనే పేరు వినిపిస్తే అది ఒక నాయకుడి పేరు మాత్రమే కాదు. ఒక భరోసా, ఒక ధైర్యం, ఒక అండ అనే భావన ప్రతి ఉద్యోగి లోను కలుగుతోంది. ఈ ఏడాది కేవలం ఆరంభం మాత్రమే. గుంటుపల్లి నాయకత్వంలో ఖమ్మం టీఎన్జీవోస్ యూనియన్ ప్రయాణం ఇంకా ఎన్నో విజయ శిఖరాలను అధిరోహించబోతోందన్న విశ్వాసం ఉద్యోగ లోకంలో బలంగా నెలకొంది.











ప్రభుత్వం నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించడం వారి ప్రతిభను వెలికితీయడం గ్రామీణ క్రీడాకారులలో స్ఫూర్తి నింపి క్రీడల యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పడమే చీఫ్ మినిస్టర్ కప్ లక్ష్యం అని ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. శనివారం నుండి ప్రారంభం అయ్యే సిఎం కప్ టార్చ్ ర్యాలీ శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా సీఎం కప్ ర్యాలీకి ఆహ్వానం పలికి పట్టణ ప్రజలు, క్రీడాకారులతో కలిసి ఎస్ఐ సిఎం కప్ టార్చ్ ర్యాలీ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో సంక్రాతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయలను ప్రతిభింబించే విధంగా సంక్రాంతి సంబరాలు ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామంలో ముగ్గుల పోటీలలో మహిళలు యువతులు భారీగా పాల్గొని వివిధ రకాల సందేశాత్మక ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రమావత్ తులసి రామ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో నిత్యం ఆనంద కాంతులు విరిసిల్లాలని, ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సుఖశాంతులు, సౌభ్రాతృత్వం, సౌభాగ్యం వెల్లివిరియాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

## అమ్మవారికి వెండి అభరణాలను బహూకరించిన చెనగోని నగేష్ గౌడ్



**కనగల్లు, జనవరి 16 (జనంసాక్షి):** మండలం లోని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ చెనగోని నగేష్ గౌడ్ వారి వ్యాపార మిత్రబృందం సహకారంతో1 లక్ష 1వేయి రూపాయల విలువచేసే వెండి అభరణాలను ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి లకు కార్యాలయంలో నగేష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో మా యొక్క వ్యాపార లావాదేవీలు ఎలాంటి సమస్యలు లేకుండా ముందుకు సాగుతున్నాయని ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన మద్యం టెండర్లలో అమ్మవారి పేరుతో మా యొక్క లైసెన్స్ ఉన్నందునే మా మిత్ర బృందానికి వైన్స్ వ్యాపారం దక్కినందున కృతజ్ఞత భావంతో సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి, చిలకమర్రి శ్రావణ కుమార చార్యులు, సీనియర్ అసిస్టెంట్ జి నాగేశ్వరరావు , కుసంఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్
- తొమ్మిది నెలలుగా నిరంతర సేవలు.. ఇకపై ప్రజా పోరాటాలకు సిద్ధం
- పదవి ఉన్నా లేకున్నా ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటా



**చౌటుప్పల్ జనవరి 16 (జనంసాక్షి)**
ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రాంతీయ అభివృద్ధి కోసం ప్రత్యక్షట పోరాటానికి సిద్ధమని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ స్పష్టం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిది నెలలుగా, ఏప్రిల్ 14, 2025 అంబేద్కర్ జయంతి నుంచి జిల్లాలో విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ తరపున నిరంతర సామాజిక సేవలు అందిస్తున్నని తెలిపారు. కేవలం సేవా కార్యక్రమాలతోనే అన్ని సమస్యలు పరిష్కారం కావని, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు చేరువగా ఉండి సమస్యలు పరిష్కరించేందుకు చౌటుప్పల్‌లో త్వరలో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇటీవల నాంపల్లి మండలం దామెర గ్రామాన్ని సందర్శించినప్పుడు అక్కడ గత పదేళ్లుగా దామెర గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ వచ్చి 12 ఏళ్లు గడుస్తున్నా, ఇంకా ఫ్లోరోసిస్ భూతం జిల్లాను వదలడం లేదన్నారు. నేటికీ ఫ్లోరోసిస్ నీటితోనే పంటలు పండుతున్నాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఎంతోమంది అర్హులైన వృద్ధులకు కనీసం పెన్షన్లు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల సాధన కోసం అండగా ఉంటానని తెలిపారు. మీ ఊరిలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కోసం అవసరమైతే అధికారులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడతానని, ఒకవేళ ప్రభుత్వం స్పందించని పక్షంలో ప్రజల తరపున పోరాటం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల కోసం నేను ఎక్కడి దాకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. నా శక్తి మేరకు సమస్యలను పరిష్కరిస్తా లేని పక్షంలో ప్రభుత్వం నుండి సాధించుకునే వరకు పోరాడుదామని తెలిపారు. మన బతుకులు బాగుంటేనే, మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. రాజకీయ పదవి ఉన్నా లేకున్నా, ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటానని ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన నాయకులు ఐదేళ్ల పాటు వారి సొంత ప్రయోజనాల కోసం, వారి అభివృద్ధి కోసమే చూసుకుంటున్నారు తప్ప, ఓట్లేసిన ప్రజల కోసం ఏమీ చేయడం లేదని ఆరోపించారు.



## మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

**కోదాడ, జనవరి 16(జనంసాక్షి):**
మండల పరధిలోని నల్లబండగూడెం గ్రామానికి చెందిన గోపి(13) మూడు సం.ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో పూర్తిగా మంచానికే పరిమితమై ఏమి చెయ్యలేని స్థితి. బాబు చికిత్సకు డబ్బులు లేక, కుటుంబ పోషణే కష్టంగా ఉన్న ఆ కుటుంబానికి నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు కిరాయికి ఉంటున్న ఇంటికి వెళ్లి శుక్రవారం ఉదయం రూ. 15,200 సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. సహాయం పొందిన కుటుంబం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్, రమావత్ సక్రూ, సుధాకర్ పాల్గొన్నారు.

## పిట్టలగూడెంలో సంక్రాంతి క్రికెట్ సంబరాలు: పోలే శశిధర్ టీమ్ విజేత





**గుర్రంపోడు జనవరి 16 (జనంసాక్షి)**
నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని గురువారం నిర్వహించిన 'వన్ డే క్రికెట్ టోర్నమెంట్' ఉత్సాహభరితంగా సాగింది. గ్రామంలోని యువతను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో మూడు జట్లు తలపడ్డాయి. ఈ టోర్నమెంట్‌లో పోలే శశిధర్ టీమ్ అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రథమ బహుమతి (రూ. 5016/-) కైవసం చేసుకుంది. కట్ట శివ టీమ్ ద్వితీయ బహుమతి (రూ. 3016/-) గెలుచుకుంది. విజేతలకు బహుమతులను ఉపసర్పంచ్ మారపాక అంబేద్కర్, రెండో వార్డు సభ్యులు పోలే ఆదాం అందజేశారు. యువత క్రీడల్లో రాణించాలి: ఉపసర్పంచ్ ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మారపాక అంబేద్కర్ మాట్లాడుతూ.. యువత కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, గ్రామంలోని యువత ఆదర్శప్రాయంగా ఉంటూ చైతన్యం కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు సభ్యులు పాలడుగు పవన్ కుమార్, 2వ వార్డు సభ్యులు పోలే ఆదాం, గ్రామ ప్రముఖులు చక్రవర్తి, సుధాకర్, శశి, నరసింహా, కిరణ్, సతీష్, నరేష్, శంకర్, నాగరాజు, గణేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల యువత క్రీడలలో ముందుండాలి
## సర్పంచ్ వగ్గు కిరణ్ కుమార్



**పెన్ పహాడ్, జనవరి 16 (జనంసాక్షి) :**
గ్రామీణ ప్రాంతాల యువత క్రీడలలో ముందుండాలని సింగా రెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ వగ్గు కిరణ్ కుమార్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, ముగ్గుల, పోటీలలో గెలుపొందిన విజేతలకు శుక్రవారం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ యువత క్రీడా పోటీలలో ముందంజలో ఉండాలని నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఖమ్మంపాటి మహేష్, క్రీడల సమన్వయకర్త బెల్లంకొండ వెంకన్న, సహకరించిన వార్డు మెంబర్లు కొండా సుహాసిని రాజేష్, పేర్ల గణేష్ , బాదావత్ ముఖేష్ , ఎరకచర్ల వెంకన్న, క్రీడాకారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం
## అందజేసిన ఎస్ఎస్సి మిత్రులు

**భువనగిరి, జనవరి 16(జనం సాక్షి)**
భువనగిరి మండలంలోని బోల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ చిన్ననాటి, ఎస్ఎస్సి మిత్రుడు కూన్సొత్ ఆంజనేయులు గారు మరణించినందున వారి కుటుంబ సభ్యులను కలిసి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించి, ఎస్ఎస్సి మిత్రుల తరపున ?40,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో 2000–2001 సంవత్సరం ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు – కనుకుంట్ల రేఖ బాబురావు (భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్), ఎస్ఎస్సిబ్యాచ్ అధ్యక్షుడు కరీం, భాస్కర్, గణేష్, బలరాం, నరేష్, మోహన్ , మల్లేష్, శ్రీను, శ్రవణ్, లక్ష్మి పతి, నర్సింహా, బోల్లేపల్లి గ్రామ పదవ తరగతి మిత్రులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన సంక్రాంతి వైపిఎల్ టోర్నమెంట్

- యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి..
- క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం ఖాయం
- విద్యా, క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించడమే నా లక్ష్యం
- సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్



**మర్రిగూడ,జనవరి16(జనంసాక్షి)**
యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరుతుందని యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. మండలంలోని యర గండ్లపల్లి లో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి వైపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ –3 ను నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్ ముగియడంతో సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ విజేతలకు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. ప్రథమ బహుమతి కింద రెడ్డగోని గణేష్ టీమ్ కు రూ.25,000, ద్వితీయ బహుమతి ఐతగోని శ్రీరామ్ టీమ్ కు రూ. 15,000, తృతీయ బహుమతి ఆవంచల దర్శన్ టీమ్ కు రూ. 10,000 నగదు తో పాటు ట్రోఫీలను మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్ తో కలిసి ఆయన అందజేశారు. టోర్నమెంట్ లో పాల్గొన్న మిగతా టీమ్ లకు ప్రోత్సాహక బహుమతులను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ మాట్లాడుతూ యువతను విద్య, క్రీడా రంగాల్లో ప్రోత్సహించేం దుకు సిద్ధంగా ఉన్నానని గ్రామంలోని యువతీ యువకులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా యువతకు కావలసిన మెటీరియల్ ను అందిస్తా నని హామీ ఇచ్చారు. రాజకీయంగా, ఉద్యోగాల పరంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,నాయకులు ,వార్డ్ మెంబెర్స్, ఆర్గనైజర్‌లు , యువకులు పాల్గొన్నారు.




*ఉద్యోగి అంటే కేవలం ఒక ఫైలు నడిపే వ్యక్తి కాదు.. అతడి వెనుక ఒక కుటుంబం, ఒక భవిష్యత్, ఒక భరోసా అవసరం. ఆ భరోసానే తన బాధ్యతగా తీసుకున్న నేత గుంటుపల్లి శ్రీనివాసరావు. ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు ఆయన సాగించిన పోరాటమే నేడు ఒక ఉద్యమంగా రూపాంతరం చెందింది. 2025 జనవరి 17 నాటికి ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నూతన కార్యవర్గం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తిచేసుకుంది. ఈ ఏడాది కాలం ఉద్యోగ సంఘాల చరిత్రలో గుంటుపల్లి యుగంగా గుర్తుండిపోయేలా అనేక చారిత్రక ఘట్టాలకు వేదికైంది. మాటలతో కాదు.. కార్యాచరణతో, హామీలతో కాదు.. ఫలితాలతో, ఉద్యోగుల హృదయాల్లో గుంటుపల్లి తనకంటూ ఒక అపూర్వ స్థానాన్ని సంపాదించుకున్నారు.*

ఖమ్మం, జనవరి 17 (జనంసాక్షి) :

# గుంటుపల్లి గుండెధైర్యం

## ఉద్యోగ లోకానికి అతనొక భరోసా.. ఖమ్మం టీఎన్జీవోస్‌కు కొత్త శ్వాస

**• అప్రతిహత ప్రస్థానానికి ఏడాది • టీఎన్జీవోస్‌లో గుంటుపల్లి మార్క్ నాయకత్వం**

### సకల ఉద్యోగుల వన సమారాధన.. గుంటుపల్లి ఘనత

గుంటుపల్లి నాయకత్వంలో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ సాధించిన అతి పెద్ద విజయం - సకల ఉద్యోగుల వన సమారాధన. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, గెజిటెడ్ అధికారులతో కలిపి సుమారు 16 వేల మంది ఒకే వేదికపై సమీకృతమయ్యారు. ఈ మహా వేదిక జిల్లా మంత్రుల సమక్షంలో ఉద్యోగుల సమస్యలను నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లింది. సమస్యలపై సానుకూల హామీలు లభించడమే కాకుండా, ఉద్యోగ సంఘాల ఐక్యతకు ఇది ఒక మైలురాయిగా నిలిచింది.

### ప్రతి ఉద్యోగికి అండగా..



గతంలో ఎన్నడూ లేనివిధంగా జిల్లా టీఎన్జీవోస్ కార్యాలయం ప్రతి ఉద్యోగికి ఓ ఆశ్రయంగా మారింది. "సమస్య ఉందా రండి, మాట్లాడుకుందాం" అనే నమ్మకాన్ని ఉద్యోగుల్లో నాటిన నాయకత్వం గుంటుపల్లిదే. ప్రతిరోజూ యూనియన్ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ, చిన్న ఉద్యోగి సమస్య నుంచి క్లిష్టమైన పరిపాలనా సమస్య వరకు స్వయంగా తెలుసుకుని పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నించడం ఆయన ప్రత్యేకత. "మాకు ఎవరు లేరు అనుకున్న వేళ గుంటుపల్లి ఉన్నారు" అనే మాట నేడు ఖమ్మం జిల్లా ఉద్యోగుల్లో ఒక నినాదంగా మారిందంటే ఆయన సంపాదించిన విశ్వాసానికి నిదర్శనం.




### ఉద్యమ స్ఫూర్తితో కొనసాగిన పోరాటాలు

రాష్ట్ర టీజీఈ జెఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావుల పిలుపు మేరకు ఖమ్మం ఐడీఓసీ నుంచి నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ జిల్లా చరిత్రలోనే ఒక సంచలనం సృష్టించింది. వేలాది మంది ఉద్యోగులు రోడ్లపైకి వచ్చి తమ హక్కుల కోసం గళమెత్తారు. అదే విధంగా టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహా ఉద్యోగ సదస్సు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించక తప్పలేదు. ఈ అన్ని ఉద్యమాలకు ముందు వరుసలో నిలిచింది గుంటుపల్లి నాయకత్వమే.



### మహిళా ఉద్యోగులకు పెద్దపీట

యూనియన్ అంటే కేవలం ఆందోళనలు కాదు అది ఒక వ్యవస్థ. ఈ వ్యవస్థను బలోపేతం చేయడంలో గుంటుపల్లి ప్రత్యేక శ్రద్ధ వహించారు. విభిన్న శాఖల ఫోరమ్‌ల ఏర్పాటు, ప్రత్యేక మహిళా విభాగం నిర్మాణం ద్వారా మహిళా ఉద్యోగుల సమస్యలకు ఒక శాశ్వత వేదికను కల్పించారు. ఇది ఖమ్మం జిల్లాలో ఉద్యోగ సంఘాల చరిత్రలో ఒక ప్రగతిశీల అడుగుగా నిలిచింది.

### సర్వమత సామరస్యానికి నిలువెత్తు ప్రతీక

ఉద్యోగుల మధ్య ఐక్యత కేవలం కార్యాలయ గోడలకే పరిమితం కాకూడదన్న భావనతో గుంటుపల్లి నాయకత్వంలో బతుకమ్మ ఉత్సవాలు, ఇఫ్తార్ విందు, సెమీ క్రిస్మస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఖమ్మం జిల్లాను సర్వమత సమ్మేళనానికి ఆదర్శంగా నిలిపాయి. ఈ ఫలితాలే గుంటుపల్లి నాయకత్వానికి గుర్తింపు

**65 మంది పంచాయతీ సెక్రటరీల రెగ్యులరైజేషన్ :** ఎన్నో నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను జిల్లా కలెక్టర్‌తో సుహృద్భావ చర్చలు జరిపి పరిష్కరించడం గుంటుపల్లి నాయకత్వంలోనే సాధ్యమైంది.

**సొంతింటి కలకు బాటలు :**

టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ద్వారా రాజీవ్ స్వగృహ ప్రాజెక్టులో గెజిటెడ్, నాన్-గెజిటెడ్ ఉద్యోగులకు ప్లాట్లు లభించేలా చేసి, వందలాది ఉద్యోగుల జీవితాల్లో భద్రతను నింపారు.

### గుంటుపల్లి అంటే నమ్మకం

నేడు ఖమ్మం జిల్లా ఉద్యోగుల్లో గుంటుపల్లి అనే పేరు వినిపిస్తే అది ఒక నాయకుడి పేరు మాత్రమే కాదు. ఒక భరోసా, ఒక ధైర్యం, ఒక అండ అనే భావన ప్రతి ఉద్యోగి లోను కలుగుతోంది. ఈ ఏడాది కేవలం ఆరంభం మాత్రమే. గుంటుపల్లి నాయకత్వంలో ఖమ్మం టీఎన్జీవోస్ యూనియన్ ప్రయాణం ఇంకా ఎన్నో విజయ శిఖరాలను అధిరోహించబోతోందన్న విశ్వాసం ఉద్యోగ లోకంలో బలంగా నెలకొంది.

